మాట్లాడుతున్న నాయకుడు దాసరి రాజశేఖర్

అర్వింద్ .. ఓ నియంత

బీసీలకు నేనే దొరను అనే భావనలో ఉన్నడు

బండి సంజయ్‌ని అవమానించిండు

బీజేపీలో బీసీలను హీనంగా చూస్తుర్రు

బీఆర్ఎస్ నాయకుడు దాసరి రాజశేఖర్ ఫైర్

కోరుట్ల, నవంబర్ 28: కోరుట్ల బీజేపీ అభ్యర్థి బీసీలకు దొరగా చెలామని అవుదామనే ఉద్దేశంతో అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నాడని బీఆర్ఎస్ నాయకుడు దాసరి రాజశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీలో ఉన్నప్పుడు అర్వింద్ దృష్టికి సమస్యలు తీసుకెళ్తే ఈసడించుకునేవాడని చెప్పారు. కాలనీల్లో వరద ముప్పు కారణంగా ఇండ్లు నీట మునుగుతున్నాయని, సాయం చేయాలని కోరితే ముంపు ప్రాంతాల్లో ఎవరు ఇళ్లు కట్టుకొమ్మన్నారని ఎద్దేవా చేశాడన్నా రు. బీసీ కులానికి చెందిన వ్యక్తిగా తనను అడుగడుగునా అవమానాలకు గురి చేశాడని వాపోయాడు. అమిత్ షా మీటింగ్‌లో అన్ని తానై స భా ఏర్పాట్లు చేస్తే దొంగ పాసు అంటగట్టి బయటకు గెంటించాడన్నారు. పద్మశాలీ, మున్నూరు కాపు, ముదిరాజ్ కులస్తుల మధ్య చిచ్చుపెట్టి మత కల్లోలాలకు అజ్యం పోస్తున్నాడని ఆరోపించారు. నిజామాబాద్ నుంచి వచ్చి కోరుట్లలో పోటీ చేయాల్సిన అవసరం ఏముందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ఫొటోను కోరుట్లలోని తన కార్యాలయంలో పెడితే ఆ ఫొటో తీసివేసే వరకూ కార్యాలయం లోకి అడుగు పెట్టలేదని వెల్లడించారు. సంజయ్ అభిమానులు, కార్యకర్తలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అర్వింద్ నియంత పోకడలు నచ్చకే పార్టీ నుంచి బయటకు వచ్చానని తేల్చి చెప్పారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో అర్వింద్ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. ఇక్కడ మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, కౌన్సిలర్ దాసరి సునీత, నాయకులు మురళి, బాజన్న ఉన్నారు.

సుంకె రవిశంకర్‌ను గెలిపించండి

మల్యాల: మద్దుట్లలో మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

మల్యాల, నవంబర్ 28: మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: నమూనా ఈవీఎం చూపుతూ ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ

కొడిమ్యాల, నవంబర్ 28: మండలంలోని పూడూర్, చెప్యాల, తిర్మలాపూర్ గ్రామాల్లో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ ఉట్కూరి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఉట్కూరి మల్లారెడ్డి, చీకట్ల సింధు, నాయకులు ఐత గణేశ్, దుబ్బాక చందు, కొలాపురి సతీశ్, కొత్తూరి మధుకర్ ఉన్నారు.

ఆశీర్వదించండి.. అండగా ఉండి సేవ చేస్తా

స్వర్ణకార సంఘం సభ్యుల మద్దతు కోరిన డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, నవంబర్ 28: తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని స్వర్ణకార సంఘం ప్రతినిధులతో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, తన నాన్న విద్యాసాగర్‌రావును నాలుగు పర్యాయలు ఎమ్మెల్యేగా ఆదరించిన కోరుట్ల ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. స్వర్ణకారుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని, కారు గుర్తుకు ఓటు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ సంఘం సభ్యులు ఉన్నారు.

డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను సన్మానిస్తున్న స్వర్ణకార సంఘం సభ్యులు

మెట్‌పల్లి : మ్యానిఫెస్టో పత్రం ఇస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

మెట్‌పల్లి రూరల్: విట్టంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

స్థానికుడికే అవకాశమివ్వండి

- కారు గుర్తుకే ఓటెయండి
- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృతం ప్రచారం

మెట్‌పల్లి, నవంబర్ 28: శాసనసభ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం తెరపడింది. ఆఖరి రోజు బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం జోరుగా సాగింది. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలతో పాటు ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, మల్లాపూర్, కోరుట్ల మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. మెట్‌పల్లి పట్టణంలో మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్ జావిద్ మైనార్టీ కుటుంబాలను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట మైనార్టీ నాయకులు తోఫిక్, సలీం, ముఖ్రం, రఫీ తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నం, నవంబర్ 28: తన తనయుడు డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సరోజ మంగళవారం గోదూర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. అంతకుముందు గ్రామ శివారు నుంచి ప్రధాన కూడలి వద్దకు బతుకమ్మ ఆడుతూ భారీ ర్యాలీగా స్వాగతం పలికారు. కాగా ఎంపీపీ జాజాల భీమేశ్వరి ఆమెకు శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోమ ప్రభాకర్, ఉప సర్పంచ్ నల్ల తిరుపతిరెడ్డి, నాయకులు జాజాల జగన్‌రావు, ఒడ్డెం శ్రీను, పురుషోత్తం, డీఎన్ నారాయణ, ఎడపెల్లి స్వామి, ఆరపెల్లి గంగాధర్, నవీన్, సుద్దాల గంగారాం, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: గోదూర్‌లో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే సతీమణి సరోజ

మల్లాపూర్, నవంబర్ 27: మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓట్లు వేసి సంజయ్‌ని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 28: విట్టంపేట, మెట్లచిట్టాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ర్యాలీలు నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటేసి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. విట్టంపేటలో సర్పంచ్ ఆకుల రాజారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండాలతో గ్రామంలోని వీధుల్లో ర్యాలీగా తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

కోరుట్ల, నవంబర్ 28: పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ పేర్ల సత్యం, నాయకులు బద్ది మురళి, నర్సారెడ్డి, సాగర్, నరేశ్, కరుణాకర్, వినోద్, శంకర్, మల్లేశ్‌రెడ్డి తదితరులున్నారు.

కోరుట్ల రూరల్, నవంబర్ 28 : కోరుట్ల మున్సిపాల్‌లో విలీనమైన గ్రామమైన ఏకీన్‌పూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కాశీరెడ్డి మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ బేర్ల సత్యం, నాయకులు నర్సారెడ్డి, అరికంటి సాగర్, పైడి మడుగు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తుర్గ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: 6వ వార్డులో సంజయ్‌కి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్: రేగుంటలో వృద్ధుడికి మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు